అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలకు పాల్పడితే సహించేది లేదు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

విశ్వంభర, హనుమకొండ : ప్రజా పాలనలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి 31వ డివిజన్ పరిధిలోని శాయంపేట, సుభాష్ వీధిలో సైడ్ డ్రైన్లు, అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యం కలిగిన శాయంపేట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గత పదేళ్లలో స్థానిక ప్రజలను పట్టించుకోని నాయకులను చూసిన ప్రజలు, ఇప్పుడు అభివృద్ధి పనులు ప్రత్యక్షంగా చూస్తున్నారని పేర్కొన్నారు. గత రెండేళ్లలోనే ఈ ప్రాంతాన్ని దాదాపు 50 సార్లు పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థలు, కమ్యూనిటీ హాల్స్, పాఠశాలల అభివృద్ధి, దేవాలయాల పునర్నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో కొత్త రోడ్లు నిర్మించడంతో అవి మోడల్ కాలనీలుగా మారాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సహకారం, స్థానిక నాయకత్వ ఐక్యతతో సమిష్టి కృషి ఫలితంగా వరంగల్ నగరం రూపురేఖలు మారుతున్నాయని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధిస్తామని నమ్మకం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రతిపక్షాలపై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు చేపడుతున్నప్పటికీ, కొందరు ప్రతిపక్ష నాయకులు వాటిని తమ కృషిగా ప్రచారం చేసుకోవడం సరైంది కాదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పదేళ్ల పాటు అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు నిధులు తీసుకురాలేదని ప్రశ్నించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ఎందుకు విఫలమయ్యారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ నగరంలో గత ప్రభుత్వాలు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. అదేవిధంగా నగరంలో భూకబ్జా సమస్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. తమ పార్టీకి చెందిన వారైనా, తమ పేరును ఉపయోగించుకొని అవకతవకలకు పాల్పడిన వారైనా కఠిన చర్యలు తప్పవని, అలాంటి విషయాలను ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, నాయకులు సత్తు రమేష్, వేణు, రాజు, రమేష్ యాదవ్, సురేష్, కృష్ణ, ఇంజినీరింగ్ అధికారులు ఈఈ రవి కుమార్, డీఈ శ్రీకాంత్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలమ్మ తల్లి ఆశీస్సులు అందరికి ఉండాలి

విశ్వంభర, సూర్యాపేట: సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయము లో గల శ్రీ శ్రీ శ్రీ ఉప్పలమ్మ తల్లి ఆశీస్సులు పట్టణ ప్రజల అందరికి ఎల్లప్పుడూ ఉంటాలి అని మున్సిపల్ ఛైర్మెన్ శ్రీమతి మొరిశెట్టి. నివేదిత లక్ష్మీ అన్నారు.. కార్యాలయ ఆవరణలో గల అమ్మ వారి గుడి నందుజరిగిన పూజ కార్యక్రమంములో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు...ఈ కార్యక్రమము లో మున్సిపల్ కమీషనర్ సి. ఎచ్. హన్మంతరెడ్డి, వైస్‌ఛైర్మెన్ యమ్. డి. షఫీ ఉల్లా, మాజీ కౌన్సిలర్ వి.దేవేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీపీఓ ఉయ్యాల సోమయ్య, ఆర్. ఓ కళ్యాణి, జూనియర్ అసిస్టెంట్ లు యమ్. డి. గౌసుద్దిన్. ఎస్. ఎస్. ఆర్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో అవని కళాశాల ప్రభంజనం

విశ్వంభర, హనుమకొండ: హనుమకొండ జిల్లా రామారంలోని అవని కళాశాల విద్యార్థులు ఆదివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆపించిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించి ప్రభంజనం సృష్టించారని అవని కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంప్రసాద్ యాదవ్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎంపీసీలో ధర్మతేజ 468 మార్కులు ధనుష్ 468 మార్కులు వరుణ్, కార్తీక్ లకు 467 మార్కులు చందన, సాత్విక్, రాంచరణ్, శ్రీనాథ్ సాధించారని 466 మార్కులను సాధించారని, బైపీసీ విభాగంలో గణేష్ ,వివేక్ 436 మార్కులు శివాని 435 మార్కులు, సిఇసి విభాగంలో రామ్ చరణ్ 482 మార్కులు సాధించారని మా కళాశాలలో చదివిన 20 మంది విద్యార్థులకు 460 మార్కులకు పైగా సాధించారని ప్రిన్సిపాల్ శ్యాం ప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తోట రఘు, సంతోష్, దయాకర్, ఏకాంతం, రాజకుమార్, రాజు, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో వైబ్రంట్ జూనియర్ కాలేజీ ప్రభంజనం

విశ్వంభర, హనుమకొండ: ఇంటర్మీడియట్ ఫలితాలలో వైబ్రంట్ జూనియర్ కాలేజి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని వైబ్రంట్ జూనియర్ కాలేజి చైర్మన్ సిరంగి శ్రీనివాస్, డైరెక్టర్ సిహెచ్ రాజేందర్‌రెడ్డి, సంయుక్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జూనియర్ కాలేజి డైరెక్టర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూగ్రామీణ పేద విద్యార్థుల కోసం కోటా రాజస్థాన్ వారి వైబ్రంట్ అకాడమిని వరంగల్లో స్థాపించడం ,జరిగిందని తెలియజేస్తూ ఆదివారము రోజున తెలంగాణ రాష్ట్రం విడుదల చేసిన మార్చి2026 ఇంటర్మిడియట్ఫలితాలలో వైబ్రంట్ జూనియర్ కాలేజి విద్యార్థులు అత్యధికంగా ప్రథమ ఫలితాలు సాధించారని, ఇలాంటి,ఫలితాలు మొదటి బ్యాచ్లోనే సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.వైబ్రంట్ అకాడమి మొదటి నుండి జేఇఇ మేయిన్స్, అడ్వాన్స్, నీట్ ,ఇంటర్మీడియట్ లలో,అత్యుత్తమమైనటువంటి,శిక్షణను వరంగల్లో అందించడం జరుగుతుందని, వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైబ్రంట్ అకాడమి ప్రిన్సిపాల్ టి. శేషుకుమార్, అడ్మినిస్ట్రేషన్ హెడ్ జి. రఘుపతి,కోఆర్డినేటర్ రామ్ గుమ్మడి, అధ్యాపక బృందంబోధనేతర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాళోజి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం

విశ్వంభర, హనుమకొండ: చింతగట్టు క్యాంపు సమీపంలో ఉన్న కాళోజి జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో కాళోజి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని ఆ కళాశాల చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగం నుండి 470 మార్కులకు గాను హర్షిత 468 మార్కులు ప్రతిమ రెడ్డి 467 మార్కులు ఈశ్వర్ 467 మార్పులు వర్షిత్ 467 మార్కులు సాధించాలని అలాగే బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను హన్సిక 435 మార్కులు ఎండి ఆయుష్మా 433 మార్కులు సాయి సుష్మిత 432 మార్కులు సాధించాలని ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను సింధు 994 మార్కులు అనుశ్రీ 992 మార్కులు బైపిసి విభాగంలో 1000 మార్కులకు ఆశ్రయ 987 మార్కులు సాధించిందని కాళోజి కళాశాల చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి ప్రిన్సిపాల్ వైకే ఎస్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఇంతటి విజయానికి తోడ్పడిన కాలేజీ డైరెక్టర్స్ రెడ్డి అనిల్ రెడ్డి మధుకర్ రెడ్డి సతీష్ కుమార్ తల్లిదండ్రులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

శివాని జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

విశ్వంభర, హనుమకొండ: హనుమకొండ జిల్లా భీమారం లోని శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు విశ్వరూపం ప్రదర్శించారని శివాని కళాశాల సెక్రటరీ తాళ్లపల్లి స్వామి గౌడ్ తెలిపారు. ఇంటర్మీడియట్ సెకండియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను రిషిత 995 మార్కులు, చంద్రిక నవ్య సంధ్య రంజిత్ 994 మార్కులు, బైపిసి రెండవ సంవత్సర విభాగంలో సహస్ర శ్రీ 995 మార్కులు, ఎంపీసీ ఫస్ట్ ఇయర్ విభాగంలో 470 మార్కులకు గాను మేకల శ్రావ్య 468 మార్కులు, అఖిలేష్ యాదవ్ 467 మార్కులు రక్షిత, రితిక 466 మార్కులు బైపిసి ఫస్టియర్ విభాగంలో తాళ్ల పెల్లి వర్షిత 437 మార్కులు బుద్దే వైష్ణవి, గాయత్రి 436 మార్కులు సాధించారని సిఇసి ఫస్టియర్ విభాగంలో గుండెబోయిన అజయ్ 500 మార్కులకు గాను 485 మార్కులు సాధించారని శివాని విద్యాసంస్థల సెక్రటరీ తాళ్ల పెల్లి స్వామి గౌడ్ తెలిపారు. మంచి మార్కులు సాధించిన శివాని విద్యార్థిని, విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ స్వామి ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, చంద్రమోహన్, డైరెక్టర్లు రాజు, రమేష్, మురళీధర్, సురేష్, సంతోష్ రెడ్డి, అభినందనలు తెలిపారు.

ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి

○ ఎస్పి కె.నరసింహ

విశ్వంభర, సూర్యాపేట: ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ప్రజలకు సూచనలు చేశారు. ప్రజలందరికీ అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని ఒక ప్రకటన తెలియజేశారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని తెలియచేశారు. జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ తెలిపారు.

దురంధర్-2 సినిమాను వీక్షించిన కిషన్ రెడ్డి

విశ్వంభర, జిహెచ్ఎంసి: దేశ రక్షణ కోసం ఎంతోమంది వీరులు వారి ప్రాణాలను త్యాగం చేయడం వెలకట్టలేనిదని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు నిరంతరం నిఘా వ్యవస్థ క్రియాశీలకంగా పనిచేస్తుందన్నారు. దురంధర్ 2 సినిమాను పార్టీ కార్యకర్తలు నాయకులు, మీడియాతో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఐమాక్స్ థియేటర్లో వీక్షించారు. ఈ సందర్భంగా కిషన్ మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించే సినిమాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తాయని ఆయన తెలిపారు. ఇలాంటి సినిమాలు యువతకు స్ఫూర్తినిచ్చే విధంగా ఉండాలని పేర్కొన్నారు.ఐమాక్స్ టాకిస్లో దేశ సేవలో నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్న కేంద్ర మంత్రి జి. కీషన్ రెడ్డి మరోసారి తన ప్రజాసేవా తత్వాన్ని చాటుకున్నారు.సాధారణంగా విశ్రాంతి సమయంగా భావించే సినిమా ప్రదర్శన సమయంలో కూడా, ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. 'దురందర్' సినిమా వీక్షిస్తున్న సందర్భంలో, ప్రజలు అందించిన వినతిపత్రాలను స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు పంపించేలా లెటర్‌పై సంతకం చేయడం ద్వారా ప్రజల పట్ల తన బాధ్యతను ఆయన స్పష్టంగా తెలియజేశారు. ఇది ఒక నాయకుడు ప్రజల సమస్యలను ఎంత ప్రాధాన్యతగా తీసుకోవాలో చూపించే ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది. ప్రజల బాగోగులే తన లక్ష్యమని, ఎక్కడ ఉన్నా – ఏ సమయంలో ఉన్నా ప్రజల కోసం పని చేయడమే తన కర్తవ్యమని జి. కిషన్ రెడ్డి మరోసారి నిరూపించారు. ఇలాంటి నాయకత్వం దేశానికి ఆదర్శం కావాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

కార్మిక హక్కుల సాధనకు సమిష్టి పోరాటమే మార్గం

విశ్వంభర, ఉత్తరాఖండ్ : కార్మికుల హక్కుల పరిరక్షణ, సంఘాల బలోపేతంపై చర్చించేందుకు ఇండియన్ అటానమస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని లక్సర్, హరిద్వార్‌లో నిర్వహించారు. దేశంలోని పలు ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. మునిసిపల్ కౌన్సిల్ లక్సర్‌లో జరిగిన ఈ సమావేశంలో కార్మికుల ఉద్యమ సమస్యలు, హక్కుల సాధనపై విస్తృతంగా చర్చించారు. సంఘాల ఐక్యతతోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం సాధ్యమని భారతీయ స్వయత్ కర్మచారి మహాసంఘ్ అధ్యక్షుడు రాజేష్ మండలి పేర్కొన్నారు. అఖిల భారత భారతీయ స్వయత్ సాక్షి కర్మచారి కార్యదర్శి అరవింద్ మిశ్రా మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కార్యాచరణను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగి జాతీయ కమిటీ సభ్యుడు ముఖేష్ సింగ్, బీఎంఎస్ ఉత్తరాఖండ్ ట్రెజరర్ సంజయ్ కాంబ్లే, ఉత్తరాఖండ్ అధ్యక్షుడు మారీఫ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సీనియర్ నాయకుడు బి. శ్రీధర్, ఉత్తరాఖండ్ బీఎంఎస్ నాయకుడు అజయ్ ఖతే, పూర్వ అధ్యక్షుడు టంకర్ కౌశల్ మాట్లాడుతూ సంఘటిత పోరాటం ద్వారానే హక్కులు సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఉత్తరాఖండ్ ప్రధాన కార్యదర్శి సుమిత్ సింఘాల్ సమావేశ లక్ష్యాలను వివరించగా, భాగ్యనగర్ మున్సిపల్ జీహెచ్ఎంసీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు భిక్షా పాటిల్, సభ్యుడు బిజేందర్ ఎస్. నైబ్రసూల్ పాల్గొన్నారు. సమావేశ నిర్వహణలో అజయ్ నారాయణ్ ఖతీ, అశ్వని, లక్ష్మణ్ సమన్వయం చేశారు.

కళ్యాణ్ జువెలర్స్ షోరూమ్ ప్రారంభం

విశ్వంభర, బోడుప్పల్ : తెలంగాణలో తమ విస్తీర్ణంలో భాగంగా హైదరాబాద్లోని మేడిపల్లిలో నూతన షో రూమ్ను కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కళ్యాణ్ ఆధ్వర్యంలో , సినీ నటి శ్రీలీలా ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీలీలా మాట్లాడుతూ కళ్యాణ్ జువెలర్స్ నీ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని నమ్మకం మరియు పారదర్శకత్వం తో పాటు కస్టమర్లకు ప్రాధాన్యత ఇచ్చే ఈ బ్రాండ్ విధానం తనకు ఎంతో ఇష్టమని, కళ్యాణ్ జువెలర్స్ నాణ్యత మరియు నైపుణ్యంలో నిరంతరం ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతోంది. తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా మేడిపల్లి వాసులకు ఆభరణాల అవసరాల కోసం దూరంగా వెళ్లవలసిన అవసరం లేకుండా అద్భుతమైన షోరూంను అందుబాటులోకి రావడం సంతోషం గా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ జువెలర్స్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు పంపిణీ

విశ్వంభర, మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని బ్యాంక్ కాలనీలో ఉన్న కింగ్స్ కింగ్ డమ్ కృష్ణవేణి స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా కింగ్స్ కింగ్డమ్ కృష్ణవేణి స్కూల్ ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రీ , ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ లని, అండర్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ లను అందజేశామని అన్నారు . మరియు ప్రతి సంవత్సరం జరుపుకునే విధంగా కాకుండా మరియు విద్యార్థులకు ఇంటి దగ్గర వారి తల్లి దండ్రులు ,పిల్లలకు హోంవర్క్ వారే నిర్వహించడం వారి ఓపికకు నమస్కరించాలి అని అలాంటి పేరెంట్స్ , లను గౌరవంతో నమస్కరిష్టు వారికి కూడా క్రీడలు నిర్వహించి మొదటి, రెండవ బహుమతిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి పేరెంట్ కు కానసొలేషన్ బహుమతి లు అందజేశామని గుర్తు చేశారు . ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ పురం ప్రీతి రెడ్డి , స్కూల్ డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్ యాదవ్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు .

పేదింటి ఆణిముత్యం

విశ్వంభర, ,అనంతగిరి: తన తండ్రి ఒక మాములు ఆటో డ్రైవర్ తన చదువుకు మాత్రం పేదరికం అడ్డు కాదనీ ఆ బాలిక నిరూపించి, ఇంటర్ ఫలితాల్లో సత్తాను చాటింది. మండలం పరిధిలోని పాలవరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ షరీఫ్ కుమార్తె అయిన షేక్ నౌషీన్ ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో సత్తా చాటింది. ఖమ్మంలో ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న నౌషిన్ 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి అందరి ప్రశంసలను అందుకుంది.తండ్రి కష్టాన్ని అర్థం చేసుకుని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కృషితో ముందుకు సాగిన నౌషీన్ ఈ విజయాన్ని సాధించడం విశేషం. ఆమె పట్టుదల, శ్రమకు గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేస్తున్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించాలని గ్రామానికి పేరు తెచ్చేవిదంగా ప్రతిభను కనబరచాలని గ్రామస్థులు కోరారు.

తెలంగాణ ఉద్యమ నాయకునికి మాతృవియోగం

విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ తెలంగాణ ఉద్యమ నాయకులు కందుల నరసింహ తల్లి తేదీ:12.04.2026 ఆదివారం రోజున అనారోగ్యంతో మరణించారు. తెలంగాణ ఉద్యమ నేత ప్రజా సేవకుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ కందుల పార్వతమ్మ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుల నరసింహ టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్, కందుల హనుమంతు, విజయ్, కందులసాయి తదితరులు పాల్గొన్నారు.

పటాన్ చెరు అభివృద్ధి కాంగ్రెస్ ఘనతే : మంత్రి దామోదర రాజనరసింహ్మా

విశ్వంభర, సంగారెడ్డి: మెదక్ నుంచి ఎంపీగా గెలుపొందిన స్వర్గీయ దేశ ప్రధాని ఇందిరా గాంధీ ప్రత్యేక చొరవతోనే దేశంలోనే పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిందని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ్మ అన్నారు. పటాన్ చెరు అభివృద్ధి ఘనత అంతా కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పటాన్ చెరు మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రులు దామోదర రాజనరసింహ, వివేక్ వెంకటస్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ పటాన్ చెరుకు ఎంతో ఘన చరిత్ర ఉన్నదని, ఉమ్మడి రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా వెలుగొందుతున్నదన్నారు. ఇందిరాగాంధీ చొరవతో బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఐఐటీ వంటి సంస్థలు వచ్చారని గుర్తు చేశారు. పారిశ్రామిక అభివృద్ధితో పాటు పేదవారికి ప్రామాణికమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించడానికి సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని రైతు, విద్య, వైద్య రంగాలతో పాటు మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. కష్టపడి పనిచేసేవారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

పటాన్ చెరుకు కాబోయే ఎమ్మెల్యే కాటా శ్రీనివాస్,,

గత ఎన్నికల్లో కాటా శ్రీనివాస్ తక్కువ ఓట్ల తేడాతో ఓటమి చెందాడని, దానిని తాము ఓటమిగా అనుకోవడం లేదని మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. రాబోయే రోజుల్లో ఇదే శ్రీనివాస్ ఇక్కడి నుంచి మళ్లీ విజయం సాధించనున్నారని, పటాన్ చెరుకు కాబోయే మీ ఎమ్మెల్యే ఆయనేనని మంత్రి చెప్పారు. కాటాను కాబోయే ఎమ్మెల్యే అని అనగానే ఆయన అభిమానులు జై శ్రీనన్న అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం ;మంత్రి వివేక్ వెంకటస్వామి..

పటాన్ చెరులో మంచి పేరున్న శివానందం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికవడం సంతోషకరం. మున్సిపల్ ఎలక్షన్ లో బాధ్యతగా పనిచేసినట్టుగానే రాబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో పనిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులు పెట్టినా ఓపికగా భరించారని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఓరోజు వస్తుందని అప్పటి వరకు ఓపికపట్టాలన్నారు. డీలిమిటేషన్ తో రాబోయే రోజుల్లో అందరికీ పదవులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, కష్టపడి పార్టీని గెలిపిస్తే కార్యకర్తలు, నాయకులు గెలిచినట్టేనన్నారు.కాటా శ్రీనివాస్,నీలం మధుల సారథ్యంలో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

కాంగ్రెస్ రైతు ప్రభుత్వం ; నిర్మలా జగ్గారెడ్డి..

ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నిక కావడం, బాధ్యతలు చేపట్టే కార్యక్రమం పండుగగా జరగడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతుల కోసం ఆలోచించే, ప్రజా పాలన అందించే ప్రభుత్వం అన్నారు. రైతు ప్రభుత్వానికి రైతుల అండదండలు ఉండేలా కమిటీ సభ్యులు పనిచేయాలన్నారు.

సీఎస్ఆర్ నిధులపై విచారణ జరిపించాలి : మంత్రికి నీలం మధు ముదిరాజ్ వినతి..

పటాన్ చెరు నియోజకవర్గంలో సీఎస్ఆర్ నిధులపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ జిల్లా ఇన్ చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి విజ్ఞప్తి చేశారు. మంత్రులతో కలిసి మార్కెట్ కమిటీ కమిటీ సభ్యులను సన్మానించారు. కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. స్వప్రయోజనాల కోసం కాంగ్రెస్ లోకి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి తీరని మోసం చేసి తిరిగి వెళ్ళాడని విమర్శించారు. నియోజకవర్గంలో సీఎస్ఆర్ నిధులపై ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే గత పన్నెండెళ్లలో జరిగిన నిధుల గోల్ మాల్ పై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎస్సార్ నిధుల అవకతవకలపై విచారణ జరపాలని మంత్రిని కోరారు. ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు జాతీయ రహదారి నుంచి లక్దారం బ్యాతోల్, బ్యాతోల్ రుద్రారం, తదితర రహదారుల దుస్థితిపై మంత్రికి వినతి పత్రం సమర్పించారు. రహదారులకు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.